తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

ఊరూరా పండగలా జరుపుకోవాలి

మరిపెడ: తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని ఊరూరా పండగలా జరుపుకోవాలని ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. మరిపెడలోని ఆడిటోరియంలో గురువారం డోర్నకల్ నియోజకవర్గ స్థాయి పార్టీ, ప్రజాప్రతినిధులు, అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్, మచ్చ శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోతు సింధూర, ఎంపీపీ అరుణ, జెడ్పీటీసీ శారద, తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు: దశాబ్ది ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య అన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, కమిషనర్ సింగారపు కుమార్, సీఐ సత్యనారాయణ, ఎస్సై సతీష్ పాల్గొన్నారు.


మరిపెడ: మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్

అన్నిగ్రామాల్లో నిర్వహించాలి

మహబూబాబాద్ రూరల్: జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించాలని కాంగ్రెస్ శ్రేణులను, తెలంగాణ అభిమానులకు మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాంనాయక్ గురువారం పిలుపునిచ్చారు.

గంగారం: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండలంలోని అన్నిగ్రామాల్లో ఘనంగా నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు తెలిపారు.

భూమిపూజ

కురవి: మండలంలోని తట్టుపల్లి గ్రామంలో గురువారం రామాలయ నిర్మాణం కోసం భూమి పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బాధ్యుడు మాలోత్ నెహ్రూనాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్మాణాలకు తన వంతు సాయం అందజేస్తానని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు డీవై గిరి, లాలునాయక్, శ్యామల శ్రీనివాస్, బానోత్ రాందాస్ పాల్గొన్నారు.

పేదల సంక్షేమాన్ని మరిచిన ప్రభుత్వం

కేసముద్రం: పేదల సంక్షేమాన్ని రాష్ట్ర ప్రభుత్వం విస్మరించిందని మాజీ మంత్రి పోరిక బలరాంనాయక్ అన్నారు. గురువారం మండలంలోని కాట్రపల్లి గ్రామంలో జరిగిన పార్టీ నాయకులు సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఏం మేలు చేసిందో చెప్పిన తర్వాతే దశాబ్ది ఉత్సవాలను జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు గుగులోతు దస్రూనాయక్, ధన్నసరి సొసైటీ వైస్ చైర్మన్ అల్లం నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు. ఇనుగుర్తి మండలంలోని కోమటిపల్లి గ్రామంలో బొడ్రాయి పునఃప్రతిష్ఠాపన వేడుకల్లో బలరాంనాయక్, టీపీసీసీ అధికార ప్రతినిధి బెల్లయ్యనాయక్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బలరాంనాయక్

ధాన్యం తరలించేందుకు చర్యలు

నెల్లికుదురు: మండలంలోని సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ డేవిడ్ గురువారం పరిశీలించాడు. రెండు నెలలుగా పడుతున్న గోస, గోడును రైతులు అదనపు కలెక్టర్‌తో వెల్లబోసుకున్నారు. రైతులు ఆందోళన చెందవద్దని, త్వరలోనే తరలించేందకు అన్నిచర్యలు తీసుకుంటున్నామని అదనపు కలెక్టర్ హామీ ఇచ్చారు.


మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ డేవిడ్

తెలంగాణ ఉద్యమకారులకు సన్మానం

మహబూబాబాద్ రూరల్: తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాదాభివందనాలతో, పూలదండలతో బెల్లయ్యనాయక్ క్యాంప్ కార్యాలయంలో గురువారం సన్మానించారు. కార్యక్రమంలో టీపీసీసీ ఆదివాసీ చైర్మన్ డాక్టర్ తేజావత్ బెల్లయ్యనాయక్, ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి గుగ్గిళ్ల పీరయ్య, లంబాడి హక్కుల పోరాట సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి గుగులోత్ హరినాయక్, తదితరులు పాల్గొన్నారు.


ఉద్యమకారులను సన్మానించిన బెల్లయ్యనాయక్

సంక్షిప్త సమాచారం

రెజ్లర్లకు న్యాయం చేయాలి

నెహ్రూసెంటర్: మహిళా రెజ్లర్లపై వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీ బ్రిజ్‌భూషణ్‌ను అరెస్టు చేసి రెజ్లర్లకు న్యాయం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అల్వాల వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘం ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.

'బీసీబంధు' ప్రకటించాలి

నెహ్రూసెంటర్: రాష్ట్ర ప్రభుత్వం బీసీల అభివృద్ధి కోసం బీసీబంధు ప్రకటించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు గురువారం తెలిపారు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటా..

తొర్రూరు రూరల్: బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మాటేడు శివారులో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కనుకుంట్ల రవీందర్ కుటుంబాన్ని గురువారం మంత్రి పరామర్శించారు. ప్రమాదాల్లో మృతి చెందిన కుటుంబాలను ఆదుకునేందుకు సీఎం కేసీఆర్ బీమా సౌకర్యాన్ని కల్పిస్తామన్నారు.

పశువులు రోడ్డుపైకి రాకుండా చూసుకోవాలి

గూడూరు: నేషనల్ హైవే పక్కన గ్రామాల రైతులు తమ పాడి గేదెలు, పశువులు, ఇతర జంతువులను ఇంటి వద్దనే కట్టి ఉంచుకోవాలని, ప్రమాదాలను నివారించాలని ఎస్సై బి.రాణాప్రతాప్ అన్నారు. మండలంలోని భూపతిపేట, మర్రిమిట్ట గ్రామాల ఎన్‌హెచ్ రోడ్డు పక్కన రాత్రి వేళ, పగలు రోడ్డుపై పశువులు రావడంతో కలిగే ప్రమాదాలు, వాటి నివారణపై అవగాహన కల్పించారు.

విద్యుదాఘాతంతో ఆవు మృతి

కురవి: వస్రాం తండాకు చెందిన అజ్మీరా బుజ్జి అనే రైతుకు చెందిన ఆవు బుధవారం మేత కోసం గ్రామ శివారులోకి వెళ్లింది. అక్కడే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు అమర్చిన తీగలకు తాకి షాక్‌తో మృతి చెందింది. ఆవు విలువ సుమారు రూ.70వేలు ఉంటుందని రైతు ఆవేదనతో తెలిపాడు.

విజయవంతం చేయాలి

మహబూబాబాద్ అర్బన్: మహారాష్ట్రలోని పూనేలో నిర్వహించే 4వ జీ20 ఎడ్యుకేషన్ వర్కింగ్ గ్రూపు మీటింగ్ నేటినుంచి 15వ తేదీ వరకు వివిధ రకాల కార్యక్రమాలు ఆన్‌లైన్‌లో నిర్వహిస్తున్నామని దీనికి విద్యార్థులు హాజరై విజయవంతం చేయాలని కేంద్రీయ విద్యాలయం ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ శోభన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కేంద్రీయ విద్యాలయంలో గురువారం ఆన్‌లైన్‌లో విద్యార్థులతో ఆయన మాట్లాడారు. విద్యార్థుల్లో బేసిక్ రీడింగ్, రైటింగ్‌పై దృష్టి ఉంటుందని, విద్యార్థులు జీ20 కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

ఆర్థికసాయం

కేసముద్రం: కేసముద్రంవిలేజ్‌కి చెందిన కందుకూరి శంకర్ ఇటీవల గుండె పోటుతో మృతి చెందగా, మృతుడి కుమారుడి పేరున మృతుడి మిత్రులు, పదో తరగతి పూర్వ విద్యార్థులు కలిసి రూ.60వేల ఫిక్స్‌డ్ బాండ్‌ను గురువారం బాధిత కుటుంబానికి అందజేశారు.